# PRE-FINAL EXAMINATION, MARCH - 2025
## TELUGU (First Language)

**Class : X** | **Max. Marks : 80** | **[Time : 3:00 Hrs]**

## పార్ట్ - ఏ

**Time : 2 Hrs. 30 Min.** **Marks : 60**

**సూచనలు :**

1. పార్ట్-ఏ లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను జవాబు పత్రంలో రాయండి.
2. పార్ట్-బి లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులను అందులోనే రాసి, పార్ట్-ఏ జవాబు పత్రంతో జత చేయండి.

---

**I. అవగాహన - ప్రతిస్పందన :** **(20 మార్కులు)**

**అ) కింది గద్యాన్ని చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

సుగ్రీవ హనుమదాదులు శ్రీరాముని దగ్గరికి వచ్చారు. హనుమంతుడు శ్రీరామునితో సుగ్రీవుని పట్టాభిషేక విషయం ప్రస్తావించాడు. దీనికోసం కిష్కింధకు రమ్మని ప్రార్థించాడు. తండ్రి ఆజ్ఞ మేరకు పద్నాలుగు సంవత్సరాల వరకు ఏ గ్రామంలోగాని, నగరంలోగాని తాను అడుగుపెట్టనని చెప్పి పితృవాక్య పరిపాలనను మరోమారు చాటుకున్నాడు శ్రీరాముడు. సుగ్రీవునికి శుభం పలికాడు. తాను ప్రసవణగిరి మీద ఉంటానన్నాడు. వర్షాకాలం పోయాక సీతాన్వేషణ ప్రయత్నం ప్రారంభించమని సుగ్రీవుణ్ణి ఆదేశించాడు. సరేనన్నాడు సుగ్రీవుడు.

కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయ్యారు. కాలం గడుస్తున్నది. శరత్కాలం వచ్చింది. సీతాన్వేషణ కార్యభారాన్ని సుగ్రీవుడికి గుర్తుచేశాడు హనుమంతుడు. తదనుగుణంగా సేనలను సమీకరించమని సేనాపతి అయిన 'నీలుణ్ణి' ఆజ్ఞాపించాడు సుగ్రీవుడు. ఇది శ్రీరామునికి తెలియదు. లక్ష్మణుణ్ణి పిలిచి సుగ్రీవుని దగ్గరకి వెళ్ళమన్నాడు.

**ప్రశ్నలు :**

1. శ్రీరామునితో హనుమంతుడు ఏ విషయాన్ని ప్రస్తావించాడు?
2. హనుమంతుడు శ్రీరామున్ని కిష్కింధకు రమ్మనడానికి గల కారణం?

https://www.telanganaboard.com Visit CollegeDekho

3. శ్రీరాముడు కిష్కింధకు వెళ్ళకపోవడానికి కారణం ఏమిటి?

4. శ్రీరాముడు సుగ్రీవుణ్ణి ఏమని ఆదేశించాడు?

5. సుగ్రీవుడు వాలిని చంపమని ప్రార్థించడానికి గల కారణం?

అ) ఈ కింది పద్యాలలో ఏదైనా ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1 x 5 = 5

6. నిరయంబైన ................................................ వేయేటికిన్.

(లేదా),

వేదపురాణ శాస్త్ర ................................ పుల్లు పుల్లసన్.

ఇ) కింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు 1, 2 వాక్యాల్లో జవాబులు రాయండి.5 x 2 = 10

కుంభమేళా సాధారణంగా ప్రతి 4 సం॥రాల కొకసారి జరుగుతుంది. అర్ధకుంభమేళా ప్రతి 6 సం॥ల కొకసారి, పూర్ణ కుంభమేళా ప్రతి 12 సం॥ల కొకసారి జరుగుతుంది. ఇలా 12 పూర్ణ కుంభమేళాలు పూర్తి అయిన తర్వాత 144 సం॥ల కొకసారి మహాకుంభమేళా నిర్వహించబడ్తుంది.

అర్ధకుంభమేళాలు హరిద్వార్ లేదా ప్రయాగాలలో, పూర్ణకుంభమేళాలు ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో, 12 పూర్ణకుంభమేళాలు అంటే 144 సం॥ల కొకసారి జరిగే మహాకుంభమేళా అలహాబాద్‌లో నిర్వహించబడ్తుంది. కుంభ అనేది కుండకు సంస్కృతంలో సమానమైన అర్థంగల పదం. దీనికి కలశం అని అర్థం కూడా ఉంది. మన ఖగోళశాస్త్రం ప్రకారం కుంభం అనేది ఒకరాశి. మేళా అంటే కూటమి, కలయిక లేదా జాతరగా పేర్కొనవచ్చు.

అనేక మంది భక్తులు గంగానది వద్దకు చేరుకొని చేసుకునే వేడుకనే కుంభమేళా. ఈ కుంభమేళా సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి యొక్క స్థానాల ఆధారంగా ఎప్పటికప్పుడు నిర్ణయించడం జరుగుతుంది. ప్రస్తుతం144 సం॥ల కొకసారి జరిగే మహాకుంభ్ తేది 13-01-2025 నుండి 26-02-2025 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ (పూర్వపు అలహాబాద్) లోని గంగా,యమున, సరస్వతీ నదుల సంగమ క్షేత్రమైన త్రివేణి సంగమం వద్ద కోటానుకోట్ల మంది భక్తులతో, నాగసాధువులతో అంగరంగ వైభవంగా జరుగుతుంది.

https://www.telanganaboard.com Visit CollegeDekho

ప్రశ్నలు :

7. అర్ధకుంభమేళాలు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయి?

8. ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ప్రత్యేకత ఏమిటి?

9. కుంభమేళా అంటే ఏమిటి?

10. కుంభమేళా ఎలా నిర్ణయించబడ్తుంది?

11. త్రివేణి సంగమం అంటే ఏమిటి?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (40 మార్కులు)**

**అ) కింది ప్రశ్నలకు 5, 6 వాక్యాలలో జవాబులు రాయండి.** **4 × 3 = 12**

12. దాశరథి కృష్ణమాచార్య గురించి రాయండి.

13. పండితుడు ఎందుకు గౌరవించబడుతాడో శతకమధురిమ పాఠం ఆధారంగా వివరించండి.

14. భాగ్యరెడ్డి వర్మ నాయకత్వ పటిమకు మచ్చుతునకగా నిలిచే సంఘటనలు రాయండి.

15. 'యుగాంతం' కథ యొక్క ప్రత్యేకత ఏమిటి? https://www.telanganaboard.com

**ఆ) కింది ప్రశ్నలకు 10, 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **3 × 7 = 21**

16. 'ఎంతటివారికైనా కోపం మంచిది కాదు'. 'భిక్ష' పాఠం ఆధారంగా వివరించండి.

(లేదా)

'నగరగీతం' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

17. 'కొత్తబాట' పాఠంలో పేర్కొన్న ఆనాటి సామాజిక సమస్యలేమిటో సోదాహరణంగా వివరించండి.

(లేదా)

"గోల్కొండ కోట" గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

18. మానవీయ విలువలకు అద్దంపట్టిన గ్రంథం 'రామాయణం' సమర్థిస్తూ రాయండి.

(లేదా)

రామరావణ యుద్ధం జరిగిన తీరును వర్ణించండి.

https://www.telanganaboard.com Visit CollegeDekho

ఇ) సృజనాత్మకత : 1 × 7 = 7

19. దేశభక్తి గురించి కవిత రాయండి.

(లేదా)

పల్లెటూరు గొప్పతనాన్ని పేర్కొంటూ ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రాయండి.

❖❖❖

https://www.telanganaboard.com Visit CollegeDekho